


జనం, జగం మెచ్చిన జగనన్న పాలనకు 4 నాలుగేళ్ళు
ప్రగతి పథంలో గోపాలపురం నియోజకవర్గం
మా గౌరవ శాసనసభ్యులు శ్రీ తలారి వెంకట్రావు గారు
దృఢ సంకల్పంతో నాలుగేళ్ళు పాలనలో అభివృద్ధి పథంలో
గోపాలపురం నియోజకవర్గం
2000 కోట్ల రూపాయలతో సంక్షేమం
500 కోట్ల నిధులతో అభివృద్ధి
వైయస్ఆర్ రైతు భరోసా
గోపాలపురం నియోజకవర్గంలోని మండలాలలో ప్రతి రైతు కుటుంబానికి బీమా, వడ్డీలేని పంట రుణము, ఉచితముగా బోర్లు, ప్రకృతి విపత్తుల సహాయము అందించుట, చనిపోయిన రైతు కుటుంబానికి 7 లక్షల చొప్పున పంపిణీ చేయడం జరిగినది.
ఆరోగ్య శ్రీ
గోపాలపురం నియోజకవర్గంలో కొన్ని కోట్ల రూపాయల నిధులతో లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగినది.
అమ్మఒడి
పిల్లలను బడికి పంపిన తల్లులకు సంవత్సరానికి 15వేలు చొప్పున గోపాలపురం నియోజకవర్గంలో కొన్ని కోట్లు పంపిణీ చేయడం జరిగినది.
పింఛన్ల పెంపు
గోపాలపురం నియోజకవర్గంలో వృద్ధులకు (అవ్వ, తాతలకు), వితంతువులకు, వికలాంగులకు పింఛన్లకు సంబంధించి కొన్ని కోట్లు పంపిణీ చేయడం జరిగినది.
మద్యపాన నిషేధం
గడిచిన ప్రభుత్వంలో గోపాలపురం నియోజకవర్గంలో గతంలో ఉన్న (వైన్ బార్ & రెస్టారెంట్లు) దశలవారీగా మద్యపాన నిషేధంలో భాగంగా ఇప్పుడు కేవలం .కొన్నిటికి పరిమితం చేయడం జరిగినది.
పేదలందరికీ ఇళ్ళు
ఇళ్ళులేని పేదలందరికీ పార్టీలు, కులాలు, మతాలు, వర్గాలు చూడకుండా గోపాలపురం నియోజకవర్గంలో అందరికీ ఇళ్ళు ఇవ్వడం జరిగింది.
వైయస్ఆర్ ఆసరా - వైయస్ఆర్ చేయూత
అక్కా చెల్లెమ్మలకు ఉన్న పొదుపు సంఘాల సున్నా వడ్డీకే రుణాలు మరియు బిసి, యస్‌సి, యస్‌టి, మైనార్టీ మరియు అగ్ర కులాలలో ఆర్థికంగా వెనుకబడిన 45 సం. నుండి 60 సం.లోపు సోదరీమణులకు ఏటా 15 వేలు చొప్పున కొన్ని కోట్లు పంపిణీ చేయడం జరిగినది.
ఫీజు రీయంబర్స్‌మెంట్
పేదవారి చదువుకు అయ్యే ఖర్చు మరియు ఫీజు రీయంబర్స్‌మెంట్‌తో పాటు వసతి, భోజనం కోసం యేటా 20 వేలు చొప్పున గోపాలపురం నియోజకవర్గంలో కొన్ని కోట్లు ఖర్చు చేయడం జరిగినది.
జలయజ్ఞం
వైయస్ఆర్ కలల కన్న జలయజ్ఞంలో భాగంగా మన గోపాలపురం నియోజకవర్గంలో సుమారు కొన్ని కోట్లుతో రక్షిత మంచినీరు, సాగునీరు, చెరువులను పునరుద్ధారించడం జరిగినది.
నవరత్నాలతోపాటు హామీ ఇచ్చినవి, ఇవ్వనవి, కూడా 99 % పూర్తి చేసిన ఏకైక ప్రభుత్వం..
మన జగనన్న ప్రభుత్వం... జగనన్న ఆశీస్సులతో మన గోపాలపురం నియోజకవర్గాన్ని
అభివృద్ధిపథంలో నడిపిస్తూ... ఆపదలో ఉన్నవారికి అండగా నేనున్నంటూ... ముందుండే
మన ప్రియతమ శాసనసభ్యులు శ్రీ తలారి వెంకట్రావు గారు
శాసనసభ్యులుగా నాలుగు సంవత్సరాలు పూర్తిచేసుకున్న శుభ సందర్భంలో
వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ....
కూచిపూడి వీరవెంకట సత్యనారాయణ (వాసు)
దేవరపల్లి మండల YSRCP కన్వీనర్
గగ్గర శ్రీనివాస్
నల్లజర్ల మండల వైఎస్ఆర్‌సిపి కన్వీనర్
ప్రతాపనేని వాసు
ద్వారకాతిరుమల మండల వైఎస్ఆర్‌సిపి కన్వీనర్
పోతిరెడ్డి నాగరాజు
గోపాలపురం మండల వైఎస్ఆర్‌సిపి కన్వీనర్
కె.వి.కె.దుర్గారావు
మండల ప్రజా పరిషత్ చైర్మన్, దేవరపల్లి
ఉండవల్లి సత్యనారాయణ
మండల ప్రజా పరిషత్ చైర్మన్, గోపాలపురం
బొండాడ మోహిని
మండల ప్రజా పరిషత్ చైర్మన్, ద్వారకా తిరుమల
జంక విజయలక్ష్మి
మండల ప్రజా పరిషత్ చైర్మన్, నల్లజర్ల
కాకులపాటి లలిత
జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యురాలు, గోపాలపురం
పొట్టి స్వర్ణలత
జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యురాలు, దేవరపల్లి
ముప్పిడి లక్ష్మి
జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యురాలు, నల్లజర్ల
చిగురుపల్లి శామ్యూల్
జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, ద్వారకా తిరుమల
గోపాలపురం నియోజకవర్గ వై.యస్.ఆర్.సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు



మా అభివృద్ధి, మీ అవినీతిపై చర్చకు సిద్ధమా?

- టీడీపీ నేతలకు ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు సవాల్
- ఉండ్రాజవరంలో తాగునీటి పథకానికి శంకుస్థాపన
- సచివాలయ, హెల్త్ క్లినిక్ భవనాలు ప్రారంభం

ఉండ్రాజవరం: నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి, గత ప్రభుత్వ హయంలో జరిగిన అవినీతిపై చర్చించడానికి సిద్ధంగా ఉన్నానని నిడదవోలు ఎమ్మెల్యే జి. శ్రీనివాస్‌నాయుడు ప్రకటించారు. టీడీపీ నియోజకవర్గ నేతలు అందుకు సిద్ధమేనా? అని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓడిన తర్వాత పత్తా లేని మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు మళ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో నియోజకవర్గ ప్రజలపై ఇప్పుడు ప్రేమ కురిపిస్తున్నారని విమర్శించారు. ఉండ్రాజవరంలో రూ.5.82 కోట్ల వ్యయంతో నిర్మించే రెండు ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులకు, పైపులైన్లు, తాగునీటి కుళాయిల పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఉండ్రాజవరంలో రూ.80 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు సచివాలయ భవనాలు, రూ.17.5 లక్షల వ్యయంతో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాన్ని ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మెండే వెంకట్రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. జలజీవన్ మిషన్‌లో భాగంగా మండలంలో రూ.22.40 కోట్ల అంచనా వ్యయంతో 16 పనులు చేపడుతున్నాయన్నారు. ఉండ్రాజవరానికి సుమారు రూ.50 కోట్ల వ్యయంతో వివిధ సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య, ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి, వైస్ ఎంపీపీ నరహరశెట్టి సరోజిని, కరికాల కార్పొరేషన్ డైరెక్టర్ కరెళ్ళ మంగాదేవి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసబాబు, ఎంపీటీసీ సభ్యుడు గాడి కృష్ణఫర్, ఎంపీడీఓ ఏ. శ్రీనివాసు, తహసీల్దార్ జి.కనకరాజు, ఈఓపీఆర్డీ వీరాస్వామినాయుడు, కఠారి సిద్ధార్థ రాజు, బీఎస్సార్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.


ఉండ్రాజవరంలో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు



వాహనాల వేలం ద్వారా రూ.71 వేల ఆదాయం

దేవరపల్లి: దేవరపల్లి, గోపాలపురం, నల్లజర్ల మండలాల్లో వివిధ సారా కేసుల్లో పట్టుబడిన 8 వాహనాలకు సోమవారం స్థానిక ఎస్ఈబీ స్టేషన్ వద్ద బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వాహనాలను రూ.46,500 కనీస రేటుతో వేలం ప్రారంభించగా, రూ.71,500 గరిష్ట ధరకు పాటదారులు వేలాన్ని దక్కించుకున్నారని సీఐ సుధ తెలిపారు. 53.76 శాతం ఎక్కువ కోడ్ చేసి వాహనాలను దక్కించుకున్నట్లు ఆమె వివరించారు. అలాగే మార్చి, ఫిబ్రవరి నెలల్లో పట్టుబడిన 108 కిలోల బెల్లం, 19 లీటర్ల సారా, 4 లీటర్ల మద్యాన్ని ధ్వంసం చేసినట్టు చెప్పారు.

నేడు, రేపు 'ఆధార్' నమోదు

నిడదవోలు రూరల్: ఆధార్ బయో మెట్రిక్ నూరు శాతం పూర్తిచేయడమే లక్ష్యంగా ఈనెల 30, 31 తేదీల్లో ప్రత్యేక నమోదు శిబిరం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ టి.మూర్తిబాబు సోమవారం తెలిపారు. శెట్టిపేట పంచాయతీ కార్యాలయం వద్ద ఈ శిబిరం జరుగుతుందన్నారు.

నల్లజర్ల సీఐ లక్ష్మణ్‌రెడ్డిపై బదిలీ వేటు

కొవ్వూరు: నల్లజర్ల సీఐ కె.లక్ష్మణ్‌రెడ్డిపై బదిలీ వేటు పడింది. ఈయన గతేడాది సెప్టెంబర్ 12న ఇక్కడికి వచ్చారు. కేవలం ఎనిమిది నెలలు కాలంలోనే ఆయనను వీఆర్ (వేకెన్సీ రిజర్వుడు)కు పంపించారు. కొవ్వూరు డీఎస్పీ వీఎస్ఎన్ వర్మ ఆయన బదిలీని ధ్రువీకరించారు.సీఐని వీఆర్‌కి పంపుతున్నట్లు ఉత్తర్వులు అందాయని డీఎస్పీ తెలిపారు.

ప్రతి ఒక్కరి సంక్షేమం తన బాధ్యతగా..

- సీఎం జగన్ విధులు నిర్వహిస్తున్నారు
- నల్లజర్లలో ఎమ్మెల్యే తలారి గడప గడపకూ..

నల్లజర్ల: ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి సంక్షేమ బాధ్యతను తీసుకున్నారని, ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలను అందిస్తున్నారని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. నల్లజర్ల గ్రామంలోని 4,5వ వార్డుల్లో సోమవారం సాయంత్రం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆ పంచాయతీ సర్పంచ్ పల్లి జ్యోతి, ఉప సర్పంచ్ రాయుడు విజయ కుమార్, వైస్ ఎంపీపీ ఆరుగొల్లు మణి, ఎంపీటీసీ సభ్యురాలు మేణ్ణి వెంకటలక్ష్మి , వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కండెపు రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

గ్రామ శివార్ల నుంచి వచ్చే వర్షపు నీరు తమ గృహాల వద్ద నిలిచిపోతోందని, ఈ సమస్య పరిష్కారానికి 200 మీటర్ల పొడవునా పక్కా డ్రైన్ ఏర్పాటు చేయాలని గన్నిన శ్రీనివాస్ అనే స్థానికుడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. ఈ డ్రైన్ పనులకు అంచనాలు రూపొందించాలని అధికారులను వెంటనే ఎమ్మెల్యే ఆదేశించారు. సీసీ రహదారులు వేయించాలని, పక్కా గృహాలు, ఇళ్ల స్థలాలు, పింఛన్లు ఇప్పించాలని పలువురు గ్రామస్తులు కోరారు. ఆయా సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. గత నాలుగేళ్ల పాలనలో అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై బుక్‌లెట్‌లను ఎమ్మెల్యే తలారి ఇంటింటా అందించారు. ఎమ్మెల్యేగా నాలుగేళ్ల పదవీ కాలం పూర్తి చేసిన సందర్భంగా వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే తలారి వెంకట్రావును పుష్పగుచ్ఛాలతో అభినందించారు. కార్యక్రమంలో తహసీల్దారు కిశోర్‌కుమార్, ఎంపీడీఓ జోగేశ్వరరావులతో పాటు వివిధ శాఖల అధికారులు, పార్టీ మండల కన్వీనర్ గగ్గర శ్రీనివాస్, నల్లజర్ల సొసైటీ అధ్యక్షుడు కారుమంచి రమేష్ పాల్గొన్నారు.


నల్లజర్లలో మహిళకు బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

రెండో రోజూ ఈదురు గాలులు.. వర్షం

చాగల్లు: మండలంలో సోమవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. దాంతో ప్రజలు ఉపశమనం పొందారు. కొద్ది రోజులుగా భానుడు తన ప్రతాపాన్ని చూపుతుండడంతో ఎండ వేడిమి, ఉక్కపోతతో జనం తల్లడిల్లుతున్నారు. ఆది, సోమవారాల్లో కురిసిన వర్షంతో వారు సేద తీరారు. మండలంలో 27.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. బ్రాహ్మణగూడెం, దారవరంతో పాటు పలు గ్రామాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. చిక్కాల, కలవలపల్లి తదితర ప్రాంతాల్లో మామిడి కాయలు నేలరాలాయి.

ఆదివారం వీచిన ఈదురు గాలులకు చాగల్లు, మీనానగరం, చంద్రవరం, అమ్మగుంట తదితర ప్రాంతాల్లో సుమారు 30 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి.విద్యుత్తు శాఖ అధికారులు పడిపోయిన స్తంభాలు స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకున్నారు.

నిడదవోలు రూరల్: అంతవరకూ ఎండ తీవ్రతతో తల్లడిల్లిన ప్రజలకు ఈదురు గాలుల రూపంలో మరోసారి ప్రకృతి చుక్కలు చూపించింది. సోమవారం సాయంత్రం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై.. ఆ పై భారీ వర్షం, ఈదురు గాలులతో పాటు పిడుగులు పడ్డాయి.

ఈ గాలులకు రహదారిపై ప్రయాణం చేస్తున్న వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. నిడదవోలు- నరసాపురం మార్గంలో పలు వృక్షాలు నేలకొరిగి విద్యుత్తు తీగలపై పడ్డాయి. తీగలు తెగిపోవడంతో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. ట్రాన్స్‌కో ఏఈ రమణామూర్తి పర్యవేక్షణలో విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు.





ఉవ్వెత్తున కదిలిన జగనన్న సైన్యం

- ఎమ్మెల్యే తలారి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ
- జన సంద్రమైన జాతీయ రహదారి
- వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం



నల్లజర్లలో భారీ బైక్ ర్యాలీ చేస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, వైఎస్సార్ సీపీ శ్రేణులు

దేవరపల్లి: పల్లెల నుంచి జగనన్న జనసైన్యం ఉవ్వెత్తున కదిలింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాలను చేతబట్టుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు నాలుగేళ్ల పూర్తయిన సందర్భంగా గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో సోమవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. నాలుగేళ్లుగా గత నాలుగేళ్లుగా చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, అమరావతిలో 50 వేల మంది పేదలకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీకి సంఘీభావంగా వేలాది మంది కార్యకర్తలు రోడ్డుపై కదం తొక్కారు. ఉదయం 10 గంటలకు నల్లజర్ల నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ అనంతపల్లి, యర్నగూడెం, దేవరపల్లి మీదుగా మధ్యాహ్నం 12 గంటలకు గోపాలపురం చేరుకుంది. యర్నగూడెం బస్టాండ్ సెంటర్లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దారి పొడవునా వివిధ గ్రామాల ప్రజలు ర్యాలీకి స్వాగతం పలికారు. సుమారు 30 కిలో మీటర్ల మేర సాగిన ఈ ర్యాలీలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. 'జగనన్న.. మీకు మేమున్నాం' అంటూ కార్యకర్తలు మద్దతు పలికారు. బైక్ ర్యాలీతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. ర్యాలీలో ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, రాష్ట్ర పామాయిల్ బోర్డు డైరెక్టర్ నరహరిశెట్టి రాజేంద్రబాబు, జెడ్పీటీసీ సభ్యురాలు పాట్టి స్వర్ణలత, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, వైఎస్సార్‌సీపీ నాలుగు మండల శాఖల అధ్యక్షులు కూచిపూడి సతీష్, ప్రతాపనేని వాసుబాబు, గగ్గర శ్రీనివాస్, నాగరాజు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

గోపాలపురం: అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను నిలువునా మోసగించే గుణం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడిదని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు విమర్శించారు. బైక్ ర్యాలీలో భాగంగా గోపాలపురం వై.జంక్షన్ వద్ద గల దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి వెంకట్రావు మాట్లాడుతూ 2014లో ఇచ్చిన హామీల్లో ఏఒక్కటైనా చంద్రబాబు అమలు చేశారా? అని ప్రశ్నించారు. సెంటు స్థలం శ్మశానవాటికకు కూడా పనిచేయదని ఎద్దేవా చేస్తున్న చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.



గోపాలపురం వై.జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

'గ్యాస్' సిబ్బందికి నూతన వేతన ఒప్పందం

నిడదవోలు: పట్టణంలోని విజయలక్ష్మి , నవోదయ గ్యాస్ ఏజెన్సీల యాజమాన్యాలు, వాటిలో పనిచేస్తున్న గ్యాస్ డెలివరీ బాయ్స్, వర్కర్లకు మధ్య నూతన వేతన ఒప్పందం కుదిరింది. ఇందుకోసం స్థానిక కిరణా మర్చంట్స్ హాల్లో సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో గ్యాస్ ఏజెన్సీల యాజమాన్యం, కార్మికుల సమావేశాన్ని నిర్వహించారు. పెరిగిన నిత్యావసరాల ధరలను దృష్టిలో పెట్టుకుని వేతనాలను పెంచాలని కార్మిక నాయకులు కోరగా, అందుకు యాజమాన్యం అంగీకరించింది. ఈ నూనత వేతన ఒప్పందం రెండేళ్ల పాటు కొనసాగుతుందని సీఐటీయూ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జువ్వల రాంబాబు, గ్యాస్ ఏజెన్సీల యజమానులు సత్తి ఆదివిష్ణు, గమిని వీరన్నబాబు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం. సుందరబాబు, జిల్లా గ్యాస్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి గంటి కృష్ణ, సీఐటీయూ మండల కార్యదర్శి గుమ్మాపు డానియల్, రసూల్, యర్రా శ్రీనివాస్, ఉస్మాన్, కె.సత్యనారాయణ, రాఘవ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

చెరువులోని గుర్రపు డెక్కలో చిక్కుకుని గేదె మృతి

తాళ్లపూడి: చెరువులోని గుర్రపు డెక్క, తూడులో చిక్కుకుపోయి ఊపిరాడక పాడి గేదె మృతి చెందింది. మండలంలోని పెద్దేవం గ్రామంలోని సుగంధి చెరువులో నాలుగు రోజుల క్రితం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పశువులు నీటి కోసం సుగంధి చెరువులోకి వెళుతుంటాయి. ఈ చెరువు మొత్తం గుర్రపు డెక్క, తూడు పెరిగిపోయి ఉంద. వేసవి తాపం కారణంగా గేదెలు చెరువులోకి దిగగా గుర్రపు డెక్కలో మునిగిపోయి ఊపిరి ఆడక ఒక గేదె మృతి చెందినట్టు గ్రామస్తులు తెలిపారు. స్థానికులు గుర్తించి ఆ పశువు కళేబరాన్ని బయటకు తీశారు. గతంలో పంచాయతీకి ఆదాయ వనరుగా ఉన్న ఈ చెరువును ఇప్పకైనా అధికారులు స్పందించి శుభ్రం చేయాలని ఆ గ్రామ రైతులు కోరుతున్నారు.

పంచాయతీల్లో 80 శాతం పన్ను వసూళ్లు

తాళ్లపూడి: పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలంటూ పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేశామని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో), మండల ప్రత్యేకాధికారి పి.జగదాంబ తెలిపారు. అలాగే చెత్త నుంచి సంపద తయారీ కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించామన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆమె కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీల్లో 80 శాతం పన్నులు వసూలు చేసి ఈ విషయంలో జిల్లా ముందు వరుసలో ఉందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వేను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని 45 ప్రాంతాల్లో మ్యాప్‌లు వచ్చాయని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ టి.రాధిక, ఎంపీడీవో ఎం.రాజశేఖర్, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ కేఎస్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ఎనిమిది కాసుల ఆభరణాల చోరీ

కొవ్వూరు: స్థానిక కొవ్వూరమ్మ గుడి వీధిలో ఎనిమిది కాసుల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. దీనిపై బాధితురాలు పల్లి సత్య వెంకటలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసినట్టు పట్టణ ఎస్సై బి.దుర్గాప్రసాద్ తెలిపారు. కొత్త ఇంటిని నిర్మించుకుంటున్న వెంకటలక్ష్మి తాత్కాలిక నివాసంలో ఉంటోంది. నిర్మాణంలో ఉన్న ఇంటి పైఅంతస్తులో అలమారాలోని బాక్సులో ఈనెల 4న ఎనిమిది కాసుల బంగారు ఆభరణాలను భద్రపరిచింది. ఆరో తేదీన చూసేసరికి కనిపించడం లేదని సోమవారం ఆమె ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు..

చిట్యాలలో అ'పూర్వ' సమ్మేళనం



చిట్యాల జెడ్పీ హైస్కూల్ 1993- 94 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు

గోపాలపురం: చిట్యాల జెడ్పీ హైస్కూల్ 1993-94 బ్యాచ్ టెన్త్ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆ పాఠశాల ఆవరణలో సోమవారం జరిగింది. మిత్రులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. అప్పట్లో తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను సత్కరించారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు.

వైద్య ఖర్చులకు 'మానవత ' ఆర్థిక సాయం

తాళ్లపూడి: ప్రక్కిలంక గ్రామానికి చెందిన ముప్పిడి లక్ష్మి కిడ్నీ వ్యాధితో బాధపడుతోంది. ఆమెకు డయాలసిస్ అవసరం. వైద్య ఖర్చుల నిమిత్తం మానవత స్వచ్ఛంద సంస్థ మండల శాఖ ఆమెకు సోమవారం రూ.ఐదు వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సొమ్మును ఆ సంస్థ మండల శాఖ అధ్యక్షుడు జె.వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఆమెకు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ కొవ్వూరు నియోజకవర్గ కన్వీనర్ యాళ్ల బాబూరావు, మానవత సంస్థ సభ్యులు వి.చంద్రయ్య, అంకెం సురేష్, సనపల రాజశేఖర్, ఎం. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి ఖర్చులకు రూ.10 వేల సాయం

నిడదవోలు: పట్టణంలోని 9వ వార్డుకు చెందిన కనకవలస వీరబాబు అనారోగ్యంతో ఇటీవల కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. వైఎస్సార్ సీపీ నాయకులు సోమవారం వీరబాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైఎస్సార్ బీమా పథకం కింద వీరబాబు మట్టి ఖర్చుల కింద రూ.10 వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గాజుల రంగారావు, కౌన్సిలర్లు ఉసురుమర్తి జాన్‌బాబు, పువ్వల రదీదేవి తదితరులు పాల్గొన్నారు.


4YEARS
OF VICTORY
ప్రజల ఆశీర్వాదంతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు
చేపట్టిన రోజు నుండి పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ,
రాష్ట్ర ప్రజలకు అవసరమైన ప్రతి పనిని వారి ముంగిటకు చేరుస్తూ సాగిస్తున్న
మీ పరిపాలన నాలుగేళ్ళు పూర్తిచేసుకున్న శుభసందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి గారికి
హృదయపూర్వక శుభాకాంక్షలతో....
యస్.రాజీవ్ కృష్ణ
ప్రభుత్వ సలహాదారులు


ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో
ప్రజల ఆశీస్సులతో మా దృఢ సంకల్పంతో 4ఏళ్ల పాలనలో
అభివృద్ధి పథంలో నిడదవోలు నియోజకవర్గం
1333 కోట్లతో సంక్షేమ పథకాలు
672 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తూ....
సుమారు మొత్తం 2005 కోట్లతో
నియోజకవర్గము అభివృద్ధిలో నడుస్తుంది
ఈ శుభ సందర్భంలో నిడదవోలు నియోజకవర్గ
ప్రజలకు, నాయకులకు,కార్యకర్తలకు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ...!
నేను విన్నాను...! నేను ఉన్నాను....!!
అను నినాదంతో ఇచ్చిన వాగ్దానాలు అన్నిటినీ
అనతి కాలంలోనే పూర్తి చేసి దిగ్విజయంగా
4 సంవత్సరాలు పూర్తిచేసుకున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు
గౌ ॥శ్రీ॥ వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి
మా హృదయపూర్వక శుభాకాంక్షలు...
జి.శ్రీనివాస్ నాయుడు
నిడదవోలు MLA